www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -164 ఆదివారం14 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరాలి

## న్యాయనిపుణులు, ఇరిగేషన్ ఇంజినీర్లతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి

ఆధారాలన్నింటినీ న్యాయ నిపుణులకు ఇవ్వండి

విచారణలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారు



హైదరాబాద్ **సెప్టెంబర్13ప్రజావినికిడి:** :కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది.

మిగతా 2లో.

# ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్'

మిజోరంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం

మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం

దేశానికి ఈశాన్య రాష్ట్రాలు వృద్ధి చోదక శక్తిగా మారాయని వ్యాఖ్య

కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని

ఢిల్లీ, కోల్‌కతా, గువాహటికి మూడు కొత్త రైలు సర్వీసుల ప్రారంభం

గత ప్రభుత్వాలు ఈశాన్యంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాయని విమర్శ



ఇంఫాల్ **సెప్టెంబర్13ప్రజావినికిడి:** మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ. 7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు.

మిగతా 2లో.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

సుప్రీం ధర్మాసనం సూచన



న్యూఢిలీ **సెప్టెంబర్13ప్రజావినికిడి:** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన

2లో.

# శంషాబాద్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్

## రూ.500 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

ఇంటర్మీడియట్ బోర్డుకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన కబ్జాదారులు

స్థానికులు, బోర్డు అధికారుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా

శంషాబాద్‌లో పైగా భూములు లేవని తేల్చిన రెవెన్యూ అధికారుల విచారణ

ఆలయం, మసీదు మినహాయించి అక్రమ నిర్మాణాలను తొలగించిన అధికారులు

ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ హైడ్రా బోర్డు ఏర్పాటు

2లో.




# పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

## గద్వాలలోని గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తొమ్మిది నెలల్లో ఉప ఎన్నికలు ఖాయం

ఎమ్మెల్యే బండ్ల దొంగల ముఠాలో చేరిపోయారు





జోగులాంబ గద్వాల **సెప్టెంబర్13ప్రజావినికిడి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దమ్ముంటే.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో ఏర్పాటు చేసిన గర్జన సభకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని చెప్పిన మాట ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉందని, రాబోయే తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఉపఎన్నికలు వస్తాయని అన్నారు.

మిగతా 2లో.

# నష్టాలు వస్తున్నాయి.. మెట్రో రైలు నడపలేం

: ఎల్ అండ్ టీ లేఖ

తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ

నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన



2లో.

# మావోయిస్టు అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

ధృవీకరించిన డిజిపి జితేందర్



2లో.

# స్పీకర్ పరిధిలోని అంశం

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శ

ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్



ఎమ్మెల్యేల ఫిరాయింపు అనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్న బీఆర్ఎస్ డిమాండ్‌పై ఆయన స్పందిస్తూ, ఈ విషయాన్ని స్పీకర్ చూసుకుంటారని పేర్కొన్నారు.గాంధీ భవన్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి కేసీఆర్ బీజేపీ పెద్దల ముందు మోకరిల్లారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి



(మొదటి పేజీ తరువాయి)
దీనికోసం గద్వాల ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, 350 పడకల ఆస్పత్రి నిర్మాణం కేసీఆర్ హయాంలోనే వచ్చాయన్నారు. జిల్లా కేంద్రంలో 1375 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ నాయకులు రంగులు మార్చి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి అదనంగా 10 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందన్నారు.

ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. రూ. రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. సీడ్, పత్తి రైతులు డబ్బులు అందక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభివృద్ధి కోసమే పార్టీ మారినట్టు చెప్పారని ఇప్పుడేం అభివృద్ధి జరిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తాయని భయంతోనే పార్టీ మారలేదని, బీఆర్ఎస్‌లోనే ఉన్నానని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న మాట ఏమైందని అడిగారు. సాగు నీరు సమృద్ధిగా లభించేందుకు గట్టు, తుమ్మిళ్ల ప్రాజెక్టులు చేపడితే వాటిని ఎండబెడుతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వలసలకు కేరాఫ్‌గా ఉన్న పాలమూరును తెలంగాణ ఏర్పడ్డాక అభాగ్యులకు అన్నం పెట్టే జిల్లాగా చేశామని ఆయన తెలిపారు. అంతేకాక కేసీఆర్ 1020 గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విద్యార్థులు ఎలుకలు కొరికి చనిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలంపూర్ నియోజకవర్గం పెద్ద తాండ్రపాడులో నిర్మించ తలపెట్టిన విత్తనాల ఫ్యాక్టరీని రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ రద్దు కోసం ఆందోళన చేసిన రైతులను 15 రోజులపాటు జైల్లో పెట్టిన దుర్మార్గపు పాలన కాంగ్రెస్‌దని అన్నారు.

నిర్మల్ ప్రాంతంలో చేపట్టే విత్తనాల ఫ్యాక్టరీని రద్దు చేసినట్టే పెద్దతాండ్రపాడులో ఏర్పాటు చేసే విత్తనాల ఫ్యాక్టరీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, 10మంది కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీలు చల్ల వెంకట్రాంరెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, బాసు హనుమంత నాయుడు, నాగర్‌దొడ్డి వెంకట రాములు, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

# ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్'

(మొదటి పేజీ తరువాయి)
మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంఫాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పూర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

మిజోరం పర్యటన అనంతరం ప్రధాని మణిపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడ చురచంద్‌పూర్, ఇంఫాల్‌లలో సుమారు రూ. 8,500 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరాలి

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ??ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు- నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

(మొదటి పేజీ తరువాయి)
అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# శంషాబాద్‌లో కబ్జాదారులకు హైడ్రా షాక్ రూ.500 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

హైదరాబాద్ **సెప్టెంబర్13ప్రజావినికిడి:**
ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ ప్రభుత్వం, కబ్జాదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తాజాగా, రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం చేపట్టిన ఈ ఆపరేషన్‌లో సుమారు రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల స్థలాన్ని కబ్జాదారుల చెర నుంచి విడిపించారు.

శంషాబాద్ మండలం, శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17లో ఉన్న ఈ 12 ఎకరాల భూమిని ప్రభుత్వం 2011లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు కేటాయించింది. అయితే, కొంతకాలంగా ఈ స్థలంపై కన్నేసిన ఒక స్థానిక నాయకుడు, అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ ద్వారా ఆక్రమణకు పాల్పడ్డారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి, లోపల షెడ్లు వేసి తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ భూమిని అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొనుగోలు చేశామని చెబుతూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.అక్రమ నిర్మాణాలు ఊపందుకోవడంతో, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, స్థానిక ప్రజలు ఫొటోలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా అధికారులు వెంటనే రంగంలోకి దిగి, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. శంషాబాద్ మండల పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములే లేవని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. వేరే ప్రాంతంలోని రికార్డులను చూపిస్తూ కబ్జాకు పాల్పడినట్లు తేలింది.

సమగ్ర ఆధారాలను పరిశీలించి, అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకున్న తర్వాత హైడ్రా అధికారులు ఆక్రమణల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. జేసీబీల సహాయంతో ప్రహరీ గోడను, షెడ్లను కూల్చివేశారు. అయితే, ఆ స్థలంలోని ఎకరం పరిధిలో ఉన్న కొన్ని నివాసాలు, ఒక ఆలయం, మసీదుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మిగిలిన భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో "ఈ భూమి ప్రభుత్వానికి చెందినది" అని పేర్కొంటూ హైడ్రా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసింది.

# కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

## కుంటలో పడి తల్లీ ముగ్గురు పిల్లల దుర్మరణం

కొమురంభీం **సెప్టెంబర్13ప్రజావినికిడి:**వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నష్టాలు వస్తున్నాయి.. మెట్రో రైలు నడపలేం: ఎల్ అండ్ టీ లేఖ

**భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ**

**తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ**

**నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన**

**కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శికి లేఖ రాసిన అధికారులు**



హైదరాబాద్ **సెప్టెంబర్13ప్రజావినికిడి:**
భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు.గత కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే, మెట్రో నిర్వహణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఒకవేళ మెట్రో నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేసి అప్పగించాలని సూచించినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఆర్థికంగా భారంగా పరిణమించిన మెట్రో రైలు నిర్వహణ తమ వల్ల కాదంటూ చేతులెత్తేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం14 సెప్టెంబర్ 2025

# సీఎం సంఘాల గర్తింపుపై హర్షం వ్యక్తం



**ప్రజావినికిడి: (అంబర్‌పేట్):** ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన 9 సంఘాలకు గుర్తింపును పునరుద్ధరించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీలోని కార్మిక సమస్యల పరిష్కారం, యూనియన్ల పునరుద్ధరణపై చర్యలు తీసుకోవాలని థామస్ రెడ్డి నేతృత్వంలో సీఎం పేషీలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా థామస్‌రెడ్డి మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1965 ప్రకారం ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లోని పరిశ్రమల్లో గుర్తింపు సంఘాల ప్రాతినిధ్యాన్ని అనుమతించడం జరిగింది. కానీ గత ప్రభుత్వం అట్టి సంఘాలపై మౌఖిక ఆదేశాలతో 2 సంవత్సరాలపాటు నిషేధం విధించింది. అలాంటి పరిస్థితుల్లో విలీనం అసంపూర్ణంగా ఆగిపోయి కార్మికులు పని భారంతో కొట్టుమిట్టాడుతున్న వేళ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రభుత్వం పొందుపరిచిన హామీలను అమలు చేస్తారని ఆర్టీసీ కార్మికులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న సందర్భంగా ముఖ్య మంత్రికి హామీల అమలు గురించి విన్నవించారు. 1)ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వ విలీనాన్ని పూర్తి చేయడం. 2) ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇవ్వడం. 3)ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించడం. 4)ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుతో సంస్థను బలోపేతం చేయడం. 5)ఆర్టీసీలో కార్మికుల అభిప్రాయాలకు చోటు కల్పించడం కోసం యూనియన్లను పునరుద్ధరించడం. సీఎం దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించాలని విన్నవించారు. మహాలక్ష్మి స్కీమ్ ను విజయవంతంగా అమలు చెయ్యడం ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను పెంచిన కార్మికులకు మనోధైర్యాన్ని సమస్యల పరిష్కారం ద్వారా కల్పించాలని కోరారు. ప్రతినిధి బృందంలో ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డితో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్,కమలాకర్ గౌడ్,రాష్ట్రముఖ్య సలహాదారు బోయపల్లి యాదయ్య, జీపీఆర్‌రెడ్డి, మహమ్మద్‌అలీ, సుశీల్,సత్తయ్య మొదలగు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అబ్దుల్లాపూర్మెట్ మండలంలో పలు గ్రామాల్లో 80 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు





**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** మండలంలోని జేఎన్‌ఆర్‌ఎం కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకం జేఎన్‌ఆర్‌ఎం కాలనీ ప్రజలకు వర్తిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎందుకంటే ఈ ఇళ్లు పేదల కోసం ప్రభుత్వం కేటాయించినవని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా,ఇంధిరమ్మ ఇళ్లు,ప్రభుత్వ గృహాల్లో అద్దెకు ఉంటున్న కిరాయిదారులపై యజమానులు ఎలాంటి అద్దె వసూలు చేయరాదని ఆయన ప్రకటించారు. ఇప్పటివరకు ఆ ఇళ్లలో కిరాయిదారులుగా నివసిస్తున్నవారే స్థిర యజమానులు గా పరిగణించబడతారని ఎమ్మెల్యే ప్రకటించారు. ఇకపై యజమానులు వచ్చి అద్దె కోరడం లేదా గొడవలకు దిగితే స్థానిక పోలీసులు వారిపై చర్యలు తీసుకుంటారని ఆయన హెచ్చరించారు. కొంతమంది నగరంలో ఉంటూ పేదలకు ఇచ్చిన ఇళ్లను అద్దెకు ఇస్తూ అన్యాయంగా లాభం పొందుతున్నారని, ఇది సహించరానిది అని కూడా ఎమ్మెల్యే పేర్కొన్నారు.
దీంతో ఇకపై జేఎన్‌ఆర్‌ఎం కాలనీ, ఇంద్రమ్మ ఇళ్లలో కిరాయిదారులు యజమానులుగా మారబోతున్నారు అని డ్రైనేజీ సమస్య తీరబోతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్. అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్. మెట్టు మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర చంద్ర గౌడ్,వివిధ గ్రామ మాజీ సర్పంచులు మండల వైస్ ఎంపీపీ గ్రామాల మాజీ వైస్ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వార్డ్ మెంబర్స్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వాయిదాపడ్డ బంజారా జన సమితి ఆవిర్భావ సభ

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): సెప్టెంబర్13,** శనివారం రోజు హైదరాబాదులోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బంజారా జన సమితి ఆవిర్భావ సభను కొన్ని అనివార్య కారణాల వల్ల సభను వాయిదా వేస్తున్నట్లు బంజారా జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కరుణావత్ గాంధీ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామని వారు పేర్కొన్నారు. బంజారా జన సమితి లంబాడీల హక్కులకు గిరిజనుల అభివృద్ధి కొరకే పని చేస్తుందని వారు అన్నారు. తరుచుగా గిరిజనులపై భౌతిక దాడులు జరుగుతూనే ఉన్నాయని అలాంటి దాడులు తరిమికొట్టేందుకు గిరిజన యువతి,యువకులు, విద్యార్థులు,ఉద్యమ నాయకులు నడుంబిగించాలన్నారు



## నాగోల్ పిఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సఖి బజార్ దసరా దివాళి ఎగ్జిబిషన్,మొదటిరోజు విశేష స్పందన





**ప్రజావినికిడి,(నాగోల్): ప్రతినిధి,సెప్టెంబర్13,** నాగోల్ లోని పిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో సఖి బజార్ దసరా దివాళి ఎగ్జిబిషన్ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆర్గనైజర్స్ తరుణీ వెంకట మాధవ రెడ్డితో కలిసి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అన్ని వస్తువులను ఒకే చోట చేర్చి ఎగ్జిబిషన్ లాగా ఏర్పరిచి కాలనీ ప్రజలు వేరే ఎక్కడికి దూరం వెళ్లకుండా తమ దగ్గరే ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు స్టాల్స్ లో ఉంచాలని వారు కోరారు. అనంతరం ఆర్గనైజర్స్ తరుణి వెంకట మాధవరెడ్డి మాట్లాడుతూ,ప్రజలు కాలనీవాసుల సౌకర్యార్థం పిఎంఆర్ కన్వెన్షన్ లో సఖి బజార్ పేరిట దసరా దివాళి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. దాదాపుగా 90 స్టాల్స్ ఈ ఎగ్జిబిషన్స్ లో ఏర్పాటు చేశామని 3000 మంది పైగా మహిళలు ఎగ్జిబిషన్స్ కు వచ్చి స్టాల్స్ ను సందర్శించి కొనుగోలు చేశారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఎగ్జిబిషన్ శనివారం, ఆదివారం 2 రోజులు జరుగుతుందని కాలనీ మహిళలు స్టాల్స్ ను సందర్శించి కొనుగోలు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త,రిషి, బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెడ్డి జాగృతి మహిళ అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డి,యాంకర్ ప్రత్యూష కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల బోధనా ఫీజులు, ఉపకారవేతనాల బకాయిలను సత్వరమే విడుదల చేయాలి

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరు పట్ల చెవిలో పూలతో నిరసన

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల ఇంటర్మీడియట్,డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ,బీఈడీ,ఫార్మా, పాలిటెక్నిక్ తదితర వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల బోధన, ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15వ తేదీ నుండి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ %ఛ% పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎంఏ), ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ (ఫతీ) వృత్తి విద్యా కళాశాలలు చేపట్టనున్న కళాశాలల బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ప్రకటించారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ కూడలి వరకు చెవిలో పూలు పెట్టుకుని వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి పరచి, మేధో సంపత్తిని పెంచాల్సిన పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. రేవంత్ రెడ్డి విద్యశాఖ మంత్రిగా ఉండి కూడా ఇతర అంశాలపై దృష్టి సారిస్తున్నారే తప్ప, విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం దుర్మార్గమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారని వారు అన్నారు. ఇప్పటికే కోర్సులు





పూర్తి చేసిన, చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-25 విద్యాసంవత్సరం నాటికే రూ. 7000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. మరల ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి 1000కోట్ల అదనపు ఫీజులు అవసరం పడుతుందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం,సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని,కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని వారు ఎద్దేవా చేశారు.
రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు,262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు,200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా అధ్యాపకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దసరా పండగ లోపే విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు కె. కళ్యాణ్,రాజ్ కుమార్, మహేష్,విశాల్, నితిన్,కార్తీక్, భరద్వాజ్,రాణా, నదీమ్, కిషోర్,ప్రభాకర్,సుధీర్ లతో పాటు 20మంది పాల్గొన్నారు.

## నాగోల్ డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(నాగోల్):** శనివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీవాసుల వినతి మేరకు అట్టి కాలనీ నందు పర్యటించారు. గతంలో ఇట్టి కాలనీ నందు శ్రీ విజయ దుర్గ ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటి గా ఎర్పడింది అని తెలిపారు. అయితే కాలనీవాసులు తమ ఇండ్లలోకి పాములు ఇతర క్రిమికీటకలు వస్తున్నాయి అని ఆప్కో కాలనీ దగ్గర గోడ కట్టడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం అట్టి గోడ వల్ల చుట్టుప్రక్కల కాలనీవాసులు సరి అయిన రహదారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని తెలిపారు. కావున అట్టి గోడ కులగొట్టి దాదాపు చుట్టుపక్కల 10 కాలనీవాసులకు ఉపశమనం కలిగించాలని కోరారు. అలాగే ఇట్టి రోడ్డు గుండా ట్రంక్ లైన్ కూడా మంజూరు కావడం జరిగింది అని గుర్తు చేశారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ





ఇట్టి ట్రంక్ లైన్ మీద వున్న ఇంద్రప్రస్త కాలనీ నుంచి రావడం జరుగుతుంది అని అన్నారు. అతి త్వరలోనే ఇక్కడ కూడా ట్రంక్ లైన్ పనులు ప్రారంభం కావడం జరుగుతుందని అన్నారు. ఇట్టి ట్రంక్ లైన్ మూసి వరకు పోవడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే దారికి అడ్డుగా ఉన్న గోడ కూడా తీసివేయడం జరుగుతుంది అని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు ఆనంతుల రాజారెడ్డి,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కటేపాక రవి,ఆప్కో కాలనీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి,అంకారాజు,వెంకట్,చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల విద్యకు.. నా భరోసా..!

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
### షాద్ నగర్ నియోజకవర్గంలో 28 అంగన్వాడి భవనాల మంజూరు..
### నేను విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తా..
### అంగన్వాడి నుండి పీజీ వరకు విద్యకు ప్రభుత్వం పెద్దపీట..
### షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ వెల్లడి..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, చిన్నారులు చదువుకునే అంగన్వాడీ భవనాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోకేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఫరుక్ నగర్ మాజీ జెడ్పిటిసి పి వెంకట్రాం రెడ్డి,కేశంపేట మండల పార్టీ అధ్యక్షులు వీరేశం,సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గోపాల్ తదితరులు సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు రెండు మున్సిపాలిటీలో మొత్తం 28 నూతన అంగన్వాడి భవనాలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించానని తెలిపారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో



అంగన్వాడీ భవనాలు లేక చిన్నారి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలు తన పర్యటన ద్వారా దృష్టికి రావడంతో స్వయంగా కృషిచేసి ప్రభుత్వంతో తీవ్రంగా ప్రయత్నం చేసి నియోజకవర్గ వ్యాప్తంగా 28 అంగన్వాడి కేంద్రాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో అనేక అంగన్వాడీలను సందర్శించినప్పుడు అక్కడి పరిస్థితులు చూసి ఎంతో బాధ కలిగిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. కొన్ని అంగన్వాడి భవనాలలో ఎలుకలు పందికొక్కులు చేరి విద్యార్థులు కనీసం కూర్చునే పరిస్థితి కూడా లేకపోతే ముందుగా సొంత నిధులతో వాటిని మరమ్మత్తులు చేయించిన దాఖలాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి భవనాల నుండి మొదలుకొని డిగ్రీ పీజీ స్థాయి విద్యాసంస్థలను కూడా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నారని దీనికి అనుగుణంగానే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో విద్య కోసం ఏం అడిగినా ప్రభుత్వం చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో అంగన్వాడీ భవనాల మంజూరుకు తాను ప్రతిపాదనలు పంపగానే సంబంధిత పంచాయతీ శాఖ, సిఆర్డిఏ శాఖల వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వసతులతో బాలవికాస కేంద్రాలు విరాజిల్లుతాయని అన్నారు.

### షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా..

షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రెసిడెంట్ నెంబర్ బి/ఈ/ఈజీఎస్/242/24/25 ప్రకారం చౌదరిగూడ మండలం రావిర్యాల, చౌదరిగుడా1, గాలిగూడా 2, లచ్చంపేట, ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద, చించోడు1,మల్ల బాయి తండా,అన్నారం, కేశంపేట మండలం బైరా?న్పల్లి పరిధిలోని తేట్టకుంట తండా,కాకునూరు, అల్వాల్,బోధునం పల్లి,కొందుర్గు మండల కేంద్రం,చెరుకుపల్లి, వెంకిర్యాల 2, శ్రీరంగాపూర్, అదేవిధంగా కొత్తూరు మండలం మల్లాపూర్ తాండ, సిద్దాపూర్ 2, నందిగామ మండలం శ్రీనివాసులు గుడా, నరసప్పగూడ 2, ధన్సింగ్ తండా, రంగాపూర్ 2 గ్రామాలకు మొత్తం 28 అంగన్వాడి భవనాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో కొత్తూరు మున్సిపాలిటీలో రెండు,షాద్ నగర్ మున్సిపాలిటీలో ఆరు అంగన్వాడి భవనాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు తాండ్ర విశాలా శ్రవణ్ రెడ్డి,పి వెంకట్రాం రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి,గోపాల్, శ్రావణ్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి,నిరంతర శ్రామికుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## రాష్ట్ర మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్.. ముక్కుసూటి మనిషి శంకర్..

### షాద్ నగర్ సభలో ఎమ్మెల్యే పై మంత్రి లక్ష్మణ్ కుమార్ పొగడ్తలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఓ డైనమిక్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ పేరు తెచ్చుకున్నారని,ఆయన అసెంబ్లీలో ఉన్నారంటే ఎంతో ఉత్సాహ వాతావరణము ఉంటుందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై పొగడ్తలు కురిపించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో శనివారం సాయంత్రం కుంట్ల రామిరెడ్డి గార్డెన్ లో జరిగిన కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జాతీయ సదస్సులో హాజరైన సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఉద్దేశించి మంత్రి లక్ష్మణ్ కుమార్ పలు విషయాలను ప్రస్తావించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో ముక్కుసూటి మనిషిగా తనకు పరిచయమని అన్నారు.ఉన్నది ఉన్నట్లు చెప్పే ఎంతో ధైర్యశాలి అని ఇలాంటి డైనమిక్ ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజలకు దొరకడం అదృష్టమని అన్నారు.దాదాపు 13 కోట్ల రూపాయలతో ఎంతో ధైర్యం చేసి స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం చేపడుతున్నారంటే ఇది మామూలు విషయం కాదని కొనియాడారు.నా సహచర ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అయినందుకు ఎంతో గర్వపడుతున్నానని లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఒక సర్పంచ్ గా జీవితాన్ని ప్రారంభించి ఈనాడు ఎమ్మెల్యేగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా ఎదగడం ఎంతో గర్వకారణం అని బడుగు బలహీన వర్గాలకు చెందిన వీర్లపల్లి శంకర్ కు ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉందని మంత్రి అభినందించారు. ఎమ్మెల్యే శంకర్ తనకు సొంత తమ్ముడి లాంటివాడని అతను ఏమి అడిగినా తన మంత్రిత్వ శాఖ ద్వారా ఈ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని అన్నారు.ఇందులో భాగంగానే ఎమ్మెల్యే అడిగిన మైనార్టీ అభివృద్ధి పనులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ 8 కోట్ల రూపాయలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొగడ్తలకు ఇచ్చిన నిధులకు వినమ్రపూపూర్వకంగా దండాలు పెట్టారు.

# అవంతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తుంది

### అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఫౌండర్ ఎం.శ్రీనివాస్ రావు





**ప్రజావినికిడి,(నాగోల్):సెప్టెంబర్13,** నాగోల్ లోని కళ్యాణ లక్ష్మి గార్డెన్ లో అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ గ్రాడ్యుయేషన్ డే ను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఎం శ్రీనివాసరావు హాజరై ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు.అవంతి డిగ్రీ,పి.జి విద్యా సంస్థలు స్థాపించి 35 సంవత్సరాలుగా అనేక శాఖలుగా విస్తరించి దిగ్విజయంగా విజయపథంలో నడిపిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు పాటు పడుతుందని కొనియాడారు.ఈ విద్యాసంస్థలు భారతదేశంలో నే (టాప్)మొదటి రెండు వందల విద్యా సంస్థలలో స్థానం సంపాదించి నందలకు సంతోషం వ్యక్తం చేశారు.వీటిని విశ్వవిద్యాలయం స్థాయికి తీసుకెళ్తామని దాని కోసం ఎంతో కృషి చేస్తున్నాం అని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెఎన్టీయూ వైస్ ఛాన్సలర్ టి. కిషన్రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఉద్యోగావకాశాల గురించి అవంతి విద్యా సంస్థల గురించి పలు విషయాలు మాట్లాడారు.ఈ కార్య క్రమానికి మరో ముఖ్య అతిథిగా పరీక్షల నియంత్రణాధికారి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.శశికాంత్ మాట్లాడుతూ, చదవడం అయిపోలేదు ఇప్పుడే మొదలైందని టెక్నాలజీని ఉపయోగించుకొని కొత్త ఆలో చనలతో కంపెనీలని స్థాపించి అభివృద్ధి చెందాలని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ

# సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి..

**మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**

**చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి పల్లకీ సేవలో పాల్గొన్న విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు..**

**దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం..**

**దేవాలయ అభివృద్ధికి ?2000 విరాళం అందజేసిన పి.జయమ్మ కరుణాకర్ రెడ్డి దంపతులు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**శ్రీరామ భక్త హనుమాన్ దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కోరారు.షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవలో భక్తులతో కలిసి పాల్గొన్నారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన పి జయమ్మ కరుణాకర్ రెడ్డి దంపతులు దేవాలయాలు అభివృద్ధికి 2000 రూపాయల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా వారికి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,జి.వసంతరావు,

అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, లింగమయ్య శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్,రవి, , హనుమంత్ రెడ్డి,రవీందర్, నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఎస్ బిసి అడ్వకేట్ అసోసియేషన్..



**ప్రజావినికిడి,(విద్యానగర్):** బి సి సంగం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా శుభకాంక్షలు తెలిపిన టిఎస్ బిసి అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్,న్యాయవాదులు సమీర్ అనురాగ్, రాకేష్,రాజు గంగాపురం,కళ్యాణ్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి 20 లక్షల విరాళం..

**జేపీ దర్గా ఎస్ కే పి (రెడ్ మిక్స్ ఆర్ ఎంసి) ప్లాంట్ యజమాని (సయ్యద్ ఖాజా పాషా,కాజు) ను అభినందించిన ఎమ్మెల్యే..**


**పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేసిన ఖాజు ను సన్మానించిన ఎమ్మెల్యే..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పేద విద్యార్థుల చదువు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషికి తోడుగా కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గా కు చెందిన ఎస్ కే పి (ఆర్ఎంసి) ప్లాంటు యజమాని ఖాజు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేశారు.శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా 20 లక్షల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేశారు.పేద విద్యార్థుల శ్రేయస్సు కోసం నిర్మిస్తున్న కళాశాల భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.జేపీ దర్గాకు చెందిన ఖాజు పెద్ద ఎత్తున 20 లక్షల ఆర్థిక సహాయం అందించడం గర్వించదగ్గ విషయమని, మున్ముందు మరింత మంది దాతలు వచ్చి ఆర్థిక సహాయం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఆర్థిక సహాయం చేసిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.జేపీ దర్గా వ్యాపారస్తులు పెద్ద ఎత్తున ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

**సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 13,**

మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మండల మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని రెండవసారి మండల మహాసభ జరపడం జరిగింది.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు వెంటనే చెల్లించాలని అలాగే గుడ్ల బిల్లులు పెంచిన వేతనం కనీస వేతనం 18000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం అనంతరం రెండవసారి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవఅధ్యక్షులు నీరటి మల్లేష్ రెండవసారి ఎన్నికైన అధ్యక్షులు డబ్బి కార్ గణేష్, ఉపాధ్యక్షులు సుధాకర్ లావణ్య,జనరల్ సెక్రెటరీ సరిత,సెక్రెటరీ సావిత్రి,కమలమ్మ, కోశాధికారి లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి రాజేష్,రవీందర్, రామలక్ష్మి, కమిటీ సభ్యులు మల్లమ్మ పెద్ద గోల్కొండ,కల్పన శాతం రాయి,నర్సింగ్ రావు ఎయిర్పోర్ట్ కాలనీ,లావణ్య తొండపల్లి,శివరాణి చిన్న గోల్కొండ, యాదమ్మ తొండుపల్లి,రజిత బోటి గూడ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# బీ.ఎన్.ఐ అతిపెద్ద ఎం.ఎస్.ఎం.ఈ. ఎక్స్‌పో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**- 200 పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు,సేవలు ప్రదర్శన**

**- దేశ,విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం - రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం**








**శంషాబాద్ సెప్టెంబర్ 13**

,ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఇది తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో,సెమినార్ అనవచ్చు.ఈ కార్యక్రమాన్ని బీఎన్ఐ హైదరాబాద్ నిర్వహిస్తోంది.రెండు రోజులు జరిగే ఈ ఈవెంట్ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులను ఒకే వేదికపై చేర్చింది. ఇప్పుడు ఐదో ఎడిషన్‌లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో బీఎన్ఐ 13 ఏళ్ల సేవా ప్రయాణాన్ని సూచిస్తోంది.ఈ గోనాట్ 2025కు భారత్,మధ్య ప్రాచ్య దేశాలు,పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారు.200 పైగా ఎంఎస్ఎంఈలు తమ విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బీఎన్ఐ రీజియన్ గా నిలిచిన బీఎన్ఐ హైదరాబాద్,400 పైగా పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులను కలిగి ఉండడం ద్వారా తన విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది. మంత్రి శ్రీధర్ బాబు ఎంఎస్ఎంఈ భవిష్యత్తు,దేశ నిర్మాణంలో వాటి పాత్ర,ఈ రంగాన్ని బలపరచేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై డైనమిక్ ఫైర్‌సైడ్ చాట్ రీజియన్ గా పాల్గొన్నారు. ప్రముఖులు లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత, క్వాంటమ్ లీప్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు రాజీవ్ తల్రేజా,జూహెూ కార్పొరేషన్ ఇంజినీరింగ్, బిజినెస్ సొల్యూషన్స్ డైరెక్టర్, జూహెూ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు రాజేంద్రన్ దండపాని, జెట్ సెట్‌గో ఏవియేషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ కనికా తెక్రివాల్ తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ,ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు.ఈ వేదిక వందల వేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి,తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు.గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు.సరైన అవకాశాలతో,పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో బేకింగ్, ఫొటోగ్రఫీ,ఫ్యాషన్ డిజైన్,ఇంటీరియర్ స్టైలింగ్,అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో చాప్టర్ కాంటెస్టులు,వ్యక్తిగత పోటీలు సృజనాత్మకతతో సందడిగా సాగాయి. 121 కాన్క్లేవ్ పారిశ్రామికవేత్తలకు తమ ఆలోచనలను పంచుకోవడానికి, అవకాశాలను అన్వేషించడానికి ఒక ప్రీమియం వేదికగా నిలిచింది.మొదటి రోజు అజీమ్ బనాత్వాలా స్టాండ్-అప్ కామెడీ ఆకట్టుకుంది.ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డ్స్ అందించారు. రెండో రోజు డీజే పరొమా సంగీతంతో గ్రాండ్ ఫినాలే గాలా జరగనుంది. అనంతరం బీఎన్ఐ మూల సిద్ధాంతమైన 'గీవర్స్ గెయిన్' ప్రతిబింబించేలా అవార్డులు అందజేయనున్నారు. బీఎన్ఐ వంటేజ్ గోనాట్ 2025కి శ్రీ ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి కో-స్పాన్సర్లు ఓపీపీఈఐఎన్,పోకర్ణా లిమిటెడ్,లియో పాకర్స్ %ఽ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్గా ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్,శ్రీ ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు,క్వాంట్రా క్వార్ట్జ్ చైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్,లియో పాకర్స్ %ఽ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


# చదువుకునేవారు విద్యార్థులే కాదు
# వారు మా కన్న బిడ్డలు

## ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్..

**షాద్ నగర్ లో కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జాతీయ సదస్సు..**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గురుకుల సమాచారాన్ని వెబ్ లో ప్రారంభించిన మంత్రి..**

**గిరిజన ప్రభుత్వ విద్యార్థుల మేధస్సు ఎంతో గొప్పదని కితాబ..**

**హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,సాంఘిక సంక్షేమ శాఖ విద్యాసంస్థల రాష్ట్ర కార్యదర్శి కే. సీతాలక్ష్మి**

**విజయవంతమైన రెండు రోజుల సదస్సు-హాజరైన పలు ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు**

**జేపీ దర్గా అభివృద్ధికి కృషి చేస్తాను**

**మంత్రి లక్ష్మణ్ కుమార్ కు మైనార్టీల ఘన సన్మానం..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో రెండు రోజులపాటు జరిగిన కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జాతీయ ముగింపు సదస్సుకు మంత్రి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, సాంఘిక సంక్షేమ శాఖ విద్యాసంస్థల రాష్ట్ర కార్యదర్శి కే. సీతాలక్ష్మి సంబంధిత శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు,రాష్ట్రంలోని ఆ జిల్లాలకు చెందిన గిరిజన గురుకుల డిగ్రీ మరియు పీజీ మహిళా కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.స్థానిక కుంట్ల రామిరెడ్డి గార్డెన్ లో జరిగిన ముగింపు సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..

విద్యా రంగంలో నేడు వస్తున్న సమూల మార్పులను అవపోషణ చేసుకొని భవిష్యత్తు ప్రణాళికలను ఏర్పాటు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా ముందుకు వెళుతుందని అన్నారు. రాష్ట్రంలో గత పాలకుల తప్పుడు విధానాల వల్ల విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని జీతాలు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొనేలా చేశారని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వచ్చాక గత 18 నెలల పాలనలో విద్యాశాఖకు పెద్దపీట వేసి ప్రాధాన్యత కల్పించారన్నారు.

విద్యాభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ రాజీ పడరని అన్నారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వాహనంలో ఉస్మానియా యూనివర్సిటీకి ప్రయాణించే సమయంలో విద్యా విషయంలో తనతో స్వయంగా మాట్లాడారని అవసరమైన నిధులు ఎంత కష్టమైనా విద్యాభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.విద్య విషయంలో అభివృద్ధి నిధులు భవనాల నిర్మాణం వేతనాలు తదితర అంశాలలో సంబంధిత శాఖ కార్యదర్శి ఎక్కడ వెనక్కి తగ్గకూడదని ఒక మంత్రిగా తాను ఆదేశాలు జారీ చేస్తున్నానని విద్యా అభివృద్ధి కోసం ఎన్ని నిధులైనా వెచ్చించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గత ప్రభుత్వాల మాదిరిగా విద్యను అస్తవ్యస్తం చేయకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుదామని సూచించారు.రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ఒక్కో పాఠశాలకు 200 కోట్లకు పైగా ఖర్చు చేయడం విద్యాభివృద్ధిపై రేవంత్ రెడ్డికి ఉన్న ఆసక్తి చిత్తశుద్ధి ఏమిటో నిరూపిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునేవారు విద్యార్థులే కాదు వారు తమకన్న బిడ్డలని మంత్రి ఉద్ఘాటించారు.షాద్ నగర్ లాంటి ప్రాంతంలో కృత్రిమ మేధా జాతీయ సదస్సును రెండు రోజులపాటు నిర్వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలేను మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు.ఇక్కడ సదస్సు కోసం తన వంతు సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మంత్రి తన శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. మా గిరిజన బిడ్డలు ఎంతో గొప్ప మేధస్సుతో సదస్సులు పాల్గొనడం శుభసూచకమని అన్నారు.గొప్ప చదువులను మా బిడ్డలకు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని విద్యార్థులు ప్రజలు అధికారులు మీడియా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా గురుకుల సమాచారాన్ని వెబ్ లో మొదటిసారిగా మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే శంకర్ అధికారులతో కలిసి ప్రారంభించారు.

### విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

గత విద్యను నేడు పోల్చితే కొంతకాలంగా ప్రస్తుత విద్యా విధానాల్లో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను విద్యార్థులు అర్థం చేసుకుంటు ముందుకు సాగుతున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.సభలో ప్రసంగిస్తూ..గతంలో తాము చదువుకునే రోజుల్లో ఎన్నో కష్టాలు అనుభవించే వారమని

నాలాంటి వారితో పాటు మంత్రి లాంటి వారు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్ళమని గుర్తు చేశారు.కానీ నేడు విద్యార్థులకు ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు సమకూర్చి అత్యంత ఆధునికమైన విద్యను సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తున్నారని అన్నారు. విద్య లేనివాడు వింత పశువు అని అన్నారని కానీ నేడు ఎంతో ఎత్తుకు ఎదిగి విద్యలో కృత్రిమ మేధస్సును సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. విద్యాశాఖను తన ఆధీనంలో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.విద్య అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభినందించారు. విద్యార్థులకు రెండు రోజులపాటు సదస్సు ఏర్పాటు చేసి ఎంతో మేలు చేశారని నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రభుత్వం తరఫున అభినందించారు.

### 100 కోట్లు కాదు వంద రూపాయలు ఇవ్వలేదు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో తమ పవిత్ర జేపీ దర్గా విషయంలో 100 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఇస్తానని చెప్పి కనీసం 100వంద రూపాయలు కూడా కేటాయించలేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సభలో మంత్రి ముందు విమర్శించారు.మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా తమ ప్రాంతానికి దర్గాకు విశ్రాంతి భవనం,శౌచలాయాలు నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ ప్రాంత మైనార్టీలకు అండగా నిలబడాలని మంత్రిని వేదికపై ఎమ్మెల్యే కోరారు. దీంతో మంత్రి స్పందిస్తూ దర్గా అభివృద్ధి కోసం రూ.8 కోట్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.




### మంత్రి లక్ష్మణ్ కుమార్ కు మైనార్టీల ఘన సన్మానం

మంత్రి లక్ష్మణ్ కుమార్ కు షాద్ నగర్,జెపి దర్గాకు చెందిన పలువురు మైనార్టీలు ఘనంగా పూలమాలలు శాలువాలతో సన్మానించారు.మంత్రి రాక సందర్భంగా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,ఎమ్మెల్యే ద్వారా ఈ ప్రాంత మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.దీంతో ఎమ్మెల్యే అభ్యర్థనను స్వీకరించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ వెంటనే 8 కోట్ల రూపాయలు దర్గా అభివృద్ధి కోసం కేటాయిస్తూ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ రమేష్ బాబు,ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ నీతాపోలే,డిప్యూటీ సెక్రటరీ లింగారెడ్డి,వేణుగోపాల్ రావు పాల్గొన్న స్థానిక నేతలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం కాంగ్రెస్ సీనియర్ నేత ఆగిర్యల కృష్ణ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కొత్తూరు సుదర్శన్ గౌడ్,వన్నడ ప్రకాష్ గౌడ్,మైనార్టీ నేత జమృత్ ఖాన్,కొమ్ము కృష్ణ,అగ్గనురు బస్వం,జంగ నర్సింహులు,జాకరం చంద్ర శేఖర్,సత్యనారాయణ రెడ్డి,గోవర్ధన్,ఆగిర్ రవికుమార్ గుప్త,చలి వెంద్రం పల్లి రాజు,రాయ్ కల్ శ్రీనివాస్,విజయ్ కుమార్ రెడ్డి,అందే మోహన్,జాంగారి రవి, మసూద్ ఖాన్,సింగపగ అనిల్ కుమార్,లింగారెడ్డి గూడ అశోక్,నేతలు శ్రీశైలం గౌడ్,సర్వర్ పాషా, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరణాకర్ , భాస్కర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్,సత్య నారాయణ రెడ్డి,నర్సప్ప గూడ కృష్ణ,అర్జున్ లక్ష్మ న్,కమ్మధనం నవీన్,జెపి జయ ప్రకాష్,డాకం మనీష్ అశోక్,ముబరక్,కుమార్ స్వామి గౌడ్,అన్వర్,

గంగనమోని సత్యయ్య ,శ్రీనాథ్,నర్సింహులు, మహేందర్,శ్రీధర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు విస్తరణ పనుల కారణంగా ఓ.ఆర్.ఆర్. సర్వీస్ రోడ్డు క్లోజ్..

### శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్..




**ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 13,** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ నుండి హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డు అయన నార్త్ టోల్ ప్లాజా నుండి రాజేంద్రనగర్ సౌత్ టోల్ ప్లాజా 1.8 కిలోమీటర్ మేర సర్వీసు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా శంషాబాద్ నుండి హిమాయత్ సాగర్ వెళ్లే ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసి వేయడం జరిగిందని శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.వాహనదారులు ప్రత్యామ్నాయ రోడ్డు అయినా సింప్లెక్స్ నుండి ఎన్ హెచ్ 44 దారి గుండా వెళ్లాలి. కార్లు మరియు హెవీ వెహికల్స్ ఉన్న వాహనదారులు గచ్చిబౌలి వెళ్లేవారు తొండుపల్లి టోల్ ప్లాజా నుంచి వెళ్లగలరని అదేవిధంగా ద్విచక్ర మరియు ఆటో వాహనదారులు ఎన్ హెచ్ 44 నుండి అరాంఘర్ మెహదీపట్నం నుంచి గచ్చిబౌలి వెళ్లాలని సూచించారు.




## జర్నలిస్టులతో షాద్ నగర్ ఎమ్మెల్యే ముఖాముఖి..



**పాత్రికేయులు మారారు..పత్రికా స్వేచ్ఛ వచ్చింది..**

**నాయకుల్లోను మార్పు కనిపిస్తుంది..**

**షాద్ నగర్ పాత్రికేయులతో ఇష్టా గోష్టి ముచ్చట్లు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కాలము మారింది తెలంగాణలో పరిస్థితులు మారాయి. అదేవిధంగా పాత్రికేయుల తీరు కూడా మారింది.దానికి కారణం మీడియా రంగంలో పాత్రికేయులకు కాంగ్రెస్ హయాంలో స్వేచ్ఛ పెరిగింది. నాయకుల తీరు కూడా మారింది.అవినీతి తగ్గింది.అంతా బాగుంది.ఇలాగే ఉందాం.అసెంబ్లీని బాగు చేసుకుందాం.అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రెస్ మీట్ కు ముందు జర్నలిస్ట్ కెపి,చెక్కల శ్రీశైలం,కస్తూరి రంగన్న,ఎలికట్ట శ్రీశైలం, అప్సర్,శ్రీనివాస్,భాస్కర్,ఇలియాస్ తదితర పాత్రికేయులతో ఆయన పిచ్చాపాటిగా (ఇష్టాగోష్టి) కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఎన్నో అంశాలను ఆయన ప్రస్తావించారు. పాత్రికేయులు ఆదర్శంగా ఉండాలని, సమస్యలను స్వేచ్ఛగా వెలుగులోకి తేవాలని సూచించారు. సమస్యలపై వార్తలు రాస్తే తానతో పాటు తమ నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు.కథనాలు రాసే జర్నలిస్టు స్థాయి ఏమిటో అతడు రాసే వార్తలను బట్టి తెలిసిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నేను మారాను..నేను అక్రమంగా సంపాదించడం లేదు.. ఎవరు ప్రచారం చేసుకోవాల్సిన అవసరం లేదని, అవతలి వ్యక్తులలో మార్పు వచ్చిందా..? లేదా అనేది జనాలకు స్పష్టంగా తెలిసిపోతుందని ఆయన అన్నారు. గతంలో షాద్ నగర్ మీడియా గురించి ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు,ఇతర ముఖ్య నాయకులు మాట్లాడేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదని అన్నారు. అదేవిధంగా రాజకీయాల్లోనూ గణనీయమైన మార్పు కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. నిజాయితీగా ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ ముందుకు వెళితే ఎవరికీ సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. పాత్రికేయులైన నాయకులైన పనిచేసేది సమాజం కోసమేనని పరస్పర అవగాహనతో కలిసి ముందుకు నడవాలని అన్నారు. ఆయన మాటలు అద్యంతం ఆసక్తికరంగా,ఆకట్టుకునేలా సాగాయి. ఆయన మాటల్లో వేదాంత ధోరణి,ఆధ్యాత్మికత, పరిపక్వత కనిపించింది.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసిలు పి. వెంకట్రాంరెడ్డి విశాల శ్రావణ్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల కళాశాలలు మూసివేసిన ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదా

**స్కూలర్షిప్ పిజురియంబెస్మెంట్ విడుదల చేయకుండా తమాషా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**స్థానిక సంస్థల ఎన్నికలలో విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తాం**

**ఎం.పవన్ చౌహాన్ ఏఐ ఎస్ ఎఫ్ జిల్ల అధ్యక్షుడు**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అందాల పోటీలకు ఉన్న నిధులు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్కు లేవా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దాదపు 8.300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు బంద్ చేస్తున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కళాశాలలకు వెళ్తే ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ఇవ్వడం లేదని అన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్ ఆర్.కృష్ణన్న..

**సబ్బండవర్గాల అభివృద్ధికే కృష్ణయ్య పోరాటం. - ఘనంగా టైగర్ ఆర్ కృష్ణన్న జన్మదిన వేడుకలు..**
**జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న. -భారీగా తరలివెళ్లిన షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన సభ్యులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్),సెప్టెంబరు 13,**
బిసి జాతిపిత,బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్,పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సేన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న, ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,షాద్ నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,నియోజకవర్గం కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ సోషల్ మీడియా మొగిలేటి నరసింహులు,షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ, మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి,చౌదరిగుడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,అధ్యక్షులు రాజు హాజరైయ్యి కేక్ కటింగ్ చేసి,భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ, ఆర్.కృష్ణయ్య 50సంవత్సరాల నుంచి బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించారని తెలిపారు.దేశ చరిత్రలోనే బహుజనుల కొరకు పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని చెప్పారు.సంక్షేమ హాస్టల్లు గురుకుల పాఠశాలలో సన్నబియ్యం పెట్టియడంలో ఆర్.కృష్ణయ్య అన్న పాత్ర కీలకమన్నారు.అదేవిధంగా చట్టసభల 50శాతం రిజర్వేషన్లు కావాలని నిరంతరం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని గుర్తు చేశారు.ఈ జన్మదిన వేడుకలలో జిల్లేడు చౌదరి గూడ మండల ఉపాధ్యక్షులు పుర్రె రాజు,అమృతం,చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు సి శ్రీకాంత్,ఎలుక కూడా గ్రామ అధ్యక్షులు కే యాదయ్య, బి.బంధయ్య, సి.యాదయ్య,కే.విజయ్ కుమార్ భారీగా బీసీ సేన నాయకులు పాల్గొన్నారు.



# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

**జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి -డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు**

**అమరావతి సెప్టెంబర్13ప్రజావినికిడి:**
రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ-వల



మచిలీపట్నంలో చోటు- చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు- కూమిటీ-లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ-సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు - తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం**

**అమరావతి సెప్టెంబర్13ప్రజావినికిడి:**
మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు
ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు- జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు.
బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా




వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు.
విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్, కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు. మరోవైపు శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉంది. ఇక, ఈ వారంలో రోజుల వ్యవధిలోనే రెండు దశల్లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ వెంటనే ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది.

# తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

**ఆనాటి ఘట్టానికి 14 ఏల్లు పూర్తి...కెటిఆర్ ట్వీట్**



హైదరాబాద్, **సెప్టెంబర్13ప్రజావినికిడి::**తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లేలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా
తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

------

# కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

**విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు**



గుంటూరు **సెప్టెంబర్13ప్రజావినికిడి::** మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఎపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో 'నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు.ఈ విషయాలు బచావత్ ట్రైబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు దీనిని బలంగా ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఈ ప్రతిపాదనలపై వివిధ వేదికల ద్వారా ప్రచారం చేయిస్తున్నట్లు అర్థం అవుతోంది.

# ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేం

**జగన్‌కు దమ్ముంటే మెడికల్ టెండర్లలో పాల్గొనాలి**
**కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్**



గుంటూరు **సెప్టెంబర్13ప్రజావినికిడి::**ప్రజలను జగన్ ఎప్పుడో ఒకసారి మోసం చేయొచ్చు.. కానీ ప్రతిసారి మోసం చేయలేరని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. గుంటూరు, రాజధాని ప్రజలు బాగా తెలివిగల వారని పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు. ఐదేళ్ల పాలనో ప్రజలనో మభ్య పెట్టారని, రాష్ట్రాన్ని దోచుకున్నారని అన్నారు. ఇంవతకన్నా దారుణం ఉంటుందా అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సవాల్ విసిరారు. జగన్‌కు చేతనైతే మెడికల్ కళాశాలల్లో టెండర్లు పాడుకొని.. అభివృద్ధి చేయాలని ఛాలెంజ్ విసిరారు. శనివారం గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలను పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నజీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. ఎవరికీ అధికారం ఇవ్వాలో ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో ఎయిమ్స్‌కు నీళ్లు, రోడ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ మహిళా కళాశాలను కూడా కాపాడలేని అసమర్థత జగన్ ప్రభుత్వానిదని విమర్శించారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం చూస్తే నవ్వు వస్తోందని ఎద్దేవా చేశారు. టీ-డీపీ హయాంలోనే మెడికల్ కళాశాలకు అనుమతి తీసుకున్నామని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ ఏదో తానే కష్టపడి తెచ్చినట్లు- మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సె-టైర్లు గుప్పించారు.

# మావోయిస్టు అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

**ధృవీకరించిన డిజిపి జితేందర్**

హైదరాబాద్, **సెప్టెంబర్13ప్రజావినికిడి::**మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు- సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు- మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ- సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

# ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై తొలిసారి ఆడనున్న ఐదుగురు భారత ఆటగాళ్లు




ఆపరేషన్ సిందూర్ తర్వాత, పాకిస్తాన్‌తో భారతదేశం పాల్గొనడంపై సందేహాలు తలెత్తడంతో, ఆసియా కప్ 2025 అనిశ్చితిని ఎదుర్కొంది. చివరికి, భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిమానులు ఈ పోరును చూడబోతున్నారు. ఈ మ్యాచ్ కోసం ఇంకా టీమ్ ఇండియాను ప్రకటించలేదు. భారత జట్టులో ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌లో ఈ ఆటగాళ్లకు పాకిస్తాన్‌తో ఆడే అవకాశం లభించవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య 2012-13 నుంచి ఎలాంటి ద్వైపాక్షిక సిరీస్ జరగలేదు. ఈ రెండు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు అంతర్జాతీయ, ఆసియా ఈవెంట్స్‌లో మాత్రమే జరుగుతాయి. దీని కారణంగా, భారత జట్టులో చేరిన యువ ఆటగాళ్లు ఇప్పటివరకు పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ ఆటగాళ్లలో భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజు శాంసన్, జితేశ్ శర్మ పేర్లు ఉన్నాయి. వీరితో పాటు తిలక్ వర్మ, రింకు సింగ్ కూడా పాకిస్తాన్‌తో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. భారతదేశానికి చెందిన ఈ ఐదుగురు ఆటగాళ్లలో ముగ్గురికి ఆసియా కప్ మొదటి మ్యాచ్‌లో అవకాశం లభించింది. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్ యూఏఈతో జరిగిన ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఉన్నారు. ఒకవేళ టీమ్ ఇండియా పాకిస్తాన్‌తో జరిగే ప్లేయింగ్ ఎలెవన్ జట్టులో ఎలాంటి మార్పులు చేయకపోతే, ఈ ఆటగాళ్లు పాకిస్తాన్‌తో తమ కెరీర్‌లో తొలి మ్యాచ్ ఆడతారు. అదే సమయంలో రింకు సింగ్, జితేశ్ శర్మలు వేచి చూడాల్సి ఉంటుంది. పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సెప్టెంబర్ 14న మ్యాచ్‌కు ముందే ప్రకటించవచ్చు. ఆసియా కప్ 2025 టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. అదే సమయంలో భారత జట్టులో శుభ్‌మన్ గిల్, కుల్దీప్ యాదవ్ ఇద్దరు ఆటగాళ్లు ఉన్నారు, వీరు పాకిస్తాన్‌తో %ాణ×% మ్యాచ్‌లు ఆడారు, కానీ టీ20లో ఇంతకు ముందు పాకిస్తాన్‌తో ఎప్పుడూ ఆడలేదు. సెప్టెంబర్ 14న గిల్, కుల్దీప్ పాకిస్తాన్‌తో తొలి టీ20 మ్యాచ్ ఆడవచ్చు. భారత స్పిన్నర్లు, ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ , వరుణ్ చక్రవర్తి పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌కు ఇబ్బంది పెడతారని వసీం అక్రమ్ హెచ్చరిస్తున్నారు. "పాకిస్తాన్ మిడిల్-ఆర్డర్ బ్యాటింగ్ భారత స్పిన్నర్లతో ఇబ్బంది పడుతుంది. జస్ప్రీత్ బుమ్రాను భయంకరంగా కనిపించవచ్చు కానీ, కానీ వరుణ్, కుల్దీప్ వంటి వారు బ్యాటర్లను ఇబ్బంది పెట్టవచ్చు. బంతి పిచ్ అయిన తర్వాత ఒక బ్యాటర్ బంతిని రీడ్ చేస్తున్నాడంటే ఏమి జరుగుతుందో తెలియదని అర్థం" అని చెప్పారు. పాకిస్తాన్ లాగానే భారతదేశం కూడా 2025 ఆసియా కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడినప్పటికీ, ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌కు కుల్దీప్ యాదవ్ ఎంత ఇబ్బందికరంగా ఉంటాడో చూపించడానికి ఇది సరిపోతుంది. భారత 11 ఇదే కావచ్చు: అభిషేక్ శర్మ - ఓపెనర్, శుభ్‌మన్ గిల్ - ఓపెనర్, తిలక్ వర్మ - బ్యాటర్, సూర్యకుమార్ యాదవ్ - బ్యాటర్, సంజు సామ్సన్ - కీపర్-బ్యాటర్, హార్దిక్ పాండ్యా - ఆల్ రౌండర్, శివమ్ దూబ్టే - ఆల్ రౌండర్, అక్షర్ పటేల్ - స్పిన్నర్, వరుణ్ చక్రవర్తి - స్పిన్నర్, కుల్దీప్ యాదవ్ - స్పిన్నర్ , జస్ప్రీత్ బుమ్రా - పేసర్. బెంచ్: అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రింకు సింగ్, జితేష్ శర్మ.


# మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టండి

## - టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్




ఆసియా కప్‌లో భాగంగా దుబాయ్ వేదికగా ఆదివారం భారత్- పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందే వాతావరణం అంతటా వేడెక్కింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ఇరుజట్లు తలపడడం ఇదే తొలిసారి. ఇప్పటికీ రెండు దేశాల మధ్య వివాదాలు సద్దుమణగలేదు. ఇలాంటి పరిస్థితిలో పాకిస్థాన్‌తో భారత్ క్రికెట్ ఆడకూడదని అనేక మంది అభిమానులు, నెటిజన్లు డిమాండ్ చేశారు. బాయ్‌కాట్ అంటూ ట్రెండ్ కూడా చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ ఈ వ్యవహారంపై స్పందించాడు. టీమ్‌ఇండియా ప్లేయర్లు క్రికెట్‌పై మాత్రమే దృష్టి సారించాలని, మిగిలిన ఏ విషయాలను పట్టించుకోకూడదని బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ స్పష్టం చేశారు. "బీసీసీఐ ప్రభుత్వ నిర్ణయంతో పూర్తిగా ఏకీభవించింది. పాక్‌తో మ్యాచ్ గురించి బోర్డు క్లారిటీ ఇచ్చినప్పటి నుంచీ మా దృష్టి మ్యాచ్‌పై మాత్రమే ఉంది. భారత్- పాక్ మ్యాచ్ ఎల్లప్పుడూ ఆసక్తికరమే. ప్లేయర్లు కూడా మైదానంలో ఆటపైనే మొత్తం ఫోకస్ పెట్టాలి. మిగతా విషయాలేవీ పట్టించుకోకూడదు" అని కోటక్ చెప్పారు. అనంతరం ఇరుజట్ల కెప్టెన్లూ దూకుడుగానే ఉంటామని అన్నారు. ఉగ్రదాడి తర్వాత తొలిసారి మ్యాచ్ ఉన్నందున సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అలాగే దీనిపై భిన్నమైన డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్ర క్రీడా శాఖ మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కూడా మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన, ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే టోర్నమెంట్లను బహిష్కరించలేమని అనురాగ్ ఠాకూర్ వివరించారు. "ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే మల్టీనేషనల్ టోర్నమెంట్లలో మన మ్యాచుల్లో కచ్చితంగా పాల్గొనాలి. ఒకవేళ అలా ఆడకుండా తప్పుకుంటే, ఆ దేశాల జట్లను ఆ టోర్నీ నుంచి ఎలిమినేట్ చేస్తారు. అంతేకాదు మన ప్రత్యర్థి జట్టుకు పాయింట్లు ఇచ్చేస్తారు. అయితే టీమ్‌ఇండియా ఎట్టి పరిస్థితుల్లోనూ పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఆడదు. భారత్‌పై పాకిస్థాన్ ఉగ్రవాద దాడులు ఆపే వరకు టీమ్‌ఇండియా ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడకూడదని మేం ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం" అని ఠాకూర్ అన్నారు.కాగా, ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో యూఏఈపై భారీ విజయం సాధించిన యువ భారత్ జోష్‌మీదుంది. అభిషేక్ శర్మ, శుబ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సంజు శాంసన్, సూర్య కుమార్, దూబే, రింకూ లాంటి ఆటగాళ్లతో టీమ్‌ఇండియా ఫుల్ స్ట్రాంగ్‌గా ఉంది. బుమ్రా, కుల్దీప్, అక్షర్, వరుణ్ లాంటి ప్లేయర్లతో బౌలింగ్ లైనప్ కూడా బలంగా ఉంది. అన్ని విభాగాల్లో భారత్ పటిష్ఠంగా ఉంది.భారత్-పాక్ చివరిసారిగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో దిగిన భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ (100లి పరుగులు) సెంచరీతో అలరించగా, శ్రేయస్ అయ్యర్ (56 పరుగులు) రాణించాడు.

# బీసీసీఐ అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ..




భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నూతన అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ బాధ్యతలు చేపట్టనున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న రోజర్ బిన్నీ పదవి కాలం త్వరలో ముగియనుంది. దాంతో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను బీసీసీఐ చేపట్టింది. మరో రెండు వారాల్లో బీసీసీఐ సర్వసభ్య సమావేశం జరగనుంది.ఈ సమావేశంలోనే ఎలాంటి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా అధ్యక్షుడిని ఎన్నుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్స్ మద్దతు తెలిపేలా బీసీసీఐ చర్యలు చేపట్టింది. సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది.సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. బీసీసీఐ నయా అధ్యక్షుడి రేసులో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఉన్నారని కూడా ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ కార్యాలయం ఖండించింది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తి లేదని స్పష్టం చేసింది.అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా ఉన్నట్లు అర్థమవుతోంది. సెప్టెంబర్ 28న బీసీసీఐ నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశంలో పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) తమ ప్రతినిధిగా హర్భజన్ సింగ్‌ను నామినేట్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ప్రస్తుతం హర్భజన్ సింగ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022లో భజ్జీని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభకు నామినేట్ చేసింది.ఒకవేళ హర్భజన్ సింగ్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నికైతే.. సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ తర్వాత మరో వరల్డ్ కప్ విజేతకు ఈ అవకాశం వచ్చినట్లు అవుతుంది. హర్భజన్ సింగ్ టీమిండియా గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ గెలిచి జట్లలో సభ్యుడు.హర్భజన్ సింగ్‌తో పాటు బీసీసీఐ అధ్యక్షుడి రేసులో మాజీ క్రికెటర్, 63 ఏళ్ల కిరణ్ మోరె కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వెస్ట్ జోన్‌కు చెందిన వారికి ఈ సారి అధ్యక్షుడిగా అవకాశం దక్కనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కిరణ్ మోరె సౌరాష్ట్రకు చెందిన మాజీ క్రికెటర్. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆయన సెలెక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించాడు. 2019లో యూఏస్ క్రికెట్‌కు తాత్కలిక కోచ్‌గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. బోర్డు సభ్యులు కూడా సచిన్ టెండూల్కర్ పట్ల ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ టెండూల్కర్ కార్యాలయం ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొంది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తిగా లేరని స్పష్టం చేసింది. ఈ మేరకు సచిన్ టెండూల్కర్‌కు చెందిన ఎస్ఆర్‌టీ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం ఓ ప్రకటనను విడుదల చేసింది.'బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో సచిన్ టెండూల్కర్ ఉన్నారని, నామినేట్ అయ్యారని జరుగుతున్న ప్రచారం మా దృష్టికి వచ్చింది. అయితే ఇందులో ఏ మాత్రం నిజం లేదు. బీసీసీఐలోని ఏ పదవిపై సచిన్ టెండూల్కర్‌కు ఆసక్తి లేదు. నిరాధారమైన ఊహాగానాలకు ప్రాధాన్యత ఇవ్వద్దని అందర్నీ కోరుతున్నాం.'అని ఆ ప్రకటనలో పేర్కొంది.సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనుంది. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది. సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. భారత క్రికెట్ ముఖచిత్రంగా ఎదిగిన సచిన్ టెండూల్కర్.. వరల్డ్ బెస్ట్ బ్యాటర్‌గా గుర్తింపు పొందారు. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో సచిన్ 200 టెస్టులు ఆడి 15921 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 463 వన్డేల్లో 18426 పరుగులు చేసిన సచిన్.. ఒకే ఒక్క టీ20లో 10 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకున్నాడు. 2015-19 మధ్య బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సచిన్ సేవలందించాడు.

# ఫైనల్ చేరిన జైస్మిన్, నుపుర్

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జైస్మీన్ లాంబోరియా, నుపుర్ షెరాన్ దుమ్మురేపారు. అద్వితీయమైన ప్రదర్శనతో ఫైనల్ దూసుకెళ్లి బంగారు పతకానికి అడుగు దూరంలో నిలిచారు. శుక్రవారం జరిగిన మహిళల 57 కేజీల సెమీఫైనల్లో జైస్మీన్ 5-0తో ఒమైలిన్ అల్కాలా(వెనిజువెలా)ను ఓడించింది. ఫైనల్లో ఆమె పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ జులియా(పోలెండ్)తో తలపడనుంది. 80 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్లో నుపుర్ షెరాన్ 5-0తో దుజ్గస్ సెమ(తుర్కియే)ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభం నుంచి వ్యూహాత్మకంగా ఆడిన నుపుర్ ప్రత్యర్థిపై క్రమం తప్పకుండా పంచ్‌లు విసిరి.. ఆధిపత్యం చెలాయించింది. మరోవైపు మీనాక్షి హుడా స్ఫూర్తిదాయక ప్రదర్శనతో సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసింది. 48 కేజీల క్వార్టర్ ఫైనల్లో అండర్ 19 ప్రపంచ ఛాంపియన్ అలిస్ పామ్‌ఫెరి(ఇంగ్లండ్)ను మీనాక్షి చిత్తు చేసింది. ఈ బౌట్లో తన ఎత్తును అడ్వాంటేజ్‌గా మార్చుకుంది. బ్యాక్‌ఫుట్‌పై ఉంటూ ప్రత్యర్థిపై దాడి చేసింది. బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థి పంచ్‌లను కాచుకుని విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో స్థానం కోసం అల్టాంట్(మంగోలియా)తో భారత బాక్సర్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల్లో జాదుమణి సింగ్ పోరాటం క్వార్టర్స్‌లోని ముగిసింది. 50 కేజీల క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్ సాన్ జార్(కజకిస్తాన్) చేతిలో జాదుమణి ఓటమిపాలయ్యాడు. దాంతో పురుషుల్లో భారత్ పోరాటం ముగిసింది. 2013 తర్వాత పురుషుల విభాగంలో భారత్ ఒక్క పతకం కూడా సాధించకపోవడం ఇదే తొలిసారి.



# ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డ్ విజయం




### టీ20ఐలో అత్యధిక స్కోరు

### జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో విజయం

సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డ్ సృష్టించింది. సిరీస్‌లో భాగంగా రీసెంట్‌గా జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ చిత్తుగా ఓడించింది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 141 భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఆ జట్టు తొలుత 300ం స్కోర్ సాధించింది. అనంతరం అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని 158 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో పలు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి.మాంచెస్టర్ వేదికగా శుక్రవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- జాస్ బట్లర్ ఈ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం కుదేలైంది. తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ 30 బంతుల్లోనే 83 పరుగులతో రఫ్ఫాడించాడు. అతడు 276.67 స్ట్రైక్ రేట్‌తో ఆడడం విశేషం. ఓపెనర్లిద్దరు ఓ రేంజ్‌లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. అయితే 7.1 ఓవర్ వద్ద ఫార్చ్యూన్ బౌలింగ్‌లో బట్లర్ ఔటయ్యాడు. ఆ తర్వాత సాల్ట్ చెలరేగిపోయాడు. 60 బంతుల్లోనే సాల్ట్ 141పరుగులులి భారీ శతకం సాధించి ఔరా అనిపించాడు. ఇందులో 15 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉండడం విశేషం. ఈ ఇద్దరితోపాటు జాకబ్ బెతేల్ (26 పరుగులు), హ్యారీ బ్రూక్ (41లి పరుగులు) చేశారు. దీంతో ఇంగ్లాండ్ టీ20 చరిత్రలో తొలిసారి 300 పరుగుల మార్క్ అందుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ టీ20లో 300ం స్కోర్ నమోదు చేసిన మూడో జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఇంతకుముందు జింబాబ్వే (344/4 పరుగులు %జం% గాంబియా), నేపాల్ (314/3 %జం% మంగోలియా) ఈ ఫీట్ అందుకున్నాయి. అయిు ఐసీసీ ఫుల్ మెంబర్ టీమ్ (అంటే టెస్టు ఆడే దేశాలు)పై బాదిన అరుదైన ఇంగ్లాండ్ సాధించింది.కాగా, అంతర్జాతీయ టీ20ల్లో ఫుల్ మెంబర్ టీమ్‌పై అత్యధిక స్కోర్ చేసిన భారత్ రికార్డును ఇంగ్లాండ్ తాజా మ్యాచ్‌తో బ్రేక్ చేసింది. ఇదివరకు ఈ లిస్ట్‌లో భారత్ ఉండేది. గతేడాది బంగ్లాదేశ్‌పై టీమ్‌ఇండియా 297 పరుగులు చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్ 304 రన్స్‌తో భారత్ రికార్డ్ బద్దలుకొట్టింది.ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సాల్ట్ బ్యాటింగ్ గురించే. అతడు తొలి ఓవర్ నుంచే రెచ్చిపోయాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును జెట్ స్పీడ్‌తో పరిగెత్తించాడు. అతడి దెబ్బకు కగిసో రబాడ (70 పరుగులు), విలియమ్స్ (62 పరుగులు), మార్కో జాన్సన్ (60 పరుగులు) లాంటి స్టార్ బౌలర్లకు సైతం భారీ స్థాయిలో పరుగులు ఇచ్చుకున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ తరఫున వేగవంతమైన టీ20 సెంచరీ (39 బంతుల్లో) చేసిన రికార్డ్ కొట్టాడు. అలాగే ఆ జట్టు నుంచి టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన బ్యాటర్‌గానూ నిలిచాడు. కాగా, సాల్ట్ 2025 ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ తరుపున అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ 16.1 ఓవర్లలోనే 158 రన్స్‌కు ఆలౌట్ చేసింది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. టీ20 చరిత్రలోనే ఇంత భారీ తేడాతో నెగ్గిన జట్టుగా ఇంగ్లాండ్ వరల్డ్ రికార్డ్ కొట్టింది. జాంబియా బౌలర్లు చాలా నిస్సహాయంగా కనిపించారు. వీరంతా జింబాబ్వే బ్యాటర్స్ ముందు వికెట్ల కోసం వేడుకుంటూ కనిపించారు. జింబాబ్వే తరపున, కెప్టెన్ సికందర్ రజా కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సికందర్ రజా 309.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు, తదివానాషే మరుమాని 19 బంతుల్లో 62 పరుగులు చేశాడు. తదివానాషే మరుమాని 326.31 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో, క్లైవ్ మదండే 17 బంతుల్లో 53 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్లైవ్ మదండే 311.76 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 3 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జాంబియా జట్టు 14.4 ఓవర్లలో కేవలం 54 పరుగులకే కుప్పకూలింది.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్



ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ-ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.

# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం

### తల్లి ఆశీర్వాదం తీసుకుని సెలబ్రేషన్స్



తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

# రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

### రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి



టాలీవుడ్‌లో రామ్‌చరణ్-ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్-ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు- వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు- తెలుస్తోంది. అపోలో గ్రూప్స్‌తో కలిసి పలు విజయవంతమైన వ్యాపారాలు నడిపిన అనుభవం ఉన్నందున, ఈ ప్రాజెక్టు కూడా ఆమె చేతుల్లో విజయవంతమవుతుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు- సమాచారం. మొత్తానికి మెగా అభిమానులకు ఇది నిజంగా గుడ్ న్యూస్.

# అనుష్క శెట్టి బాటలో మరో నటి ఐశ్వర్య లక్ష్మి

వరుస విజయాలతో దూసుకుపోతున్న యువ నటి ఐశ్వర్య లక్ష్మి, తన అభిమానులకు షాక్ ఇస్తూ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియా ప్రపంచానికి శాశ్వతంగా వీడ్కోలు పలుకుతున్నట్లు ఆమె ప్రకటించారు. తన మానసిక ప్రశాంతతకు, వృత్తికి ఇది ఆటంకంగా మారిందని వివరిస్తూ ఓ భావోద్వేగ లేఖను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా రంగంలో నిలదొక్కుకోవాలంటే సోషల్ మీడియా తప్పనిసరి అని తొలుత భావించానని ఐశ్వర్య తెలిపారు. కానీ, అది తన పనికి ఆటంకం కలిగించడమే కాకుండా, తన ఆలోచనలను దోచుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "చిన్న చిన్న సంతోషాలను కూడా ఇది దుఃఖంగా మార్చేసింది. అంతర్జాలం సృష్టించే ఊహలకు, అంచనాలకు అనుగుణంగా జీవించడం ఒక మహిళగా నాకు చాలా కష్టంగా మారింది" అని ఆమె తన నోట్‌లో పేర్కొన్నారు.

ఒక కళాకారిణిగా తనలోని అమాయకత్వాన్ని, వాస్తవికతను కాపాడుకోవడానికే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. "సోషల్ మీడియా లేని వారిని ఈ రోజుల్లో జనాలు మర్చిపోతారని తెలుసు. అయినా ఆ సాహసానికి నేను సిద్ధంగా ఉన్నాను. నాలోని నటిని బతికించుకోవడానికే ఇంటర్నెట్‌కు దూరంగా ఉంటున్నాను" అని ఆమె వివరించారు. ఈ నిర్ణయం తన జీవితంలో బలమైన బంధాలను ఏర్పరుస్తుందని, మరిన్ని మంచి చిత్రాలలో నటించడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తనను ప్రేమగా గుర్తుంచుకోవాలని అభిమానులను కోరారు.'మామన్' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న ఐశ్వర్య లక్ష్మి, ప్రస్తుతం 'గట్ట కుస్తీ-2', 'సంబరాల ఏటిగట్టు' వంటి చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇలాంటి సమయంలో ఆమె సోషల్ మీడియాను వీడటం చర్చనీయాంశంగా మారింది. ఇటీవలే నటి అనుష్క శెట్టి కూడా సోషల్ మీడియాకు దూరమవుతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, ఇప్పుడు ఐశ్వర్య కూడా అదే బాట పట్టడం గమనార్హం. దీనితో కథానాయికలు వరుసగా ఇలాంటి నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారనే దానిపై నెటిజన్ల మధ్య ఆసక్తికర చర్చ జరుగుతోంది.



# పిల్లల ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలకు ఆధార్ లింక్ చేయాలి: సాయి తేజ్

**సోషల్ మీడియాలో చిన్నారుల ఫోటోలు, వీడియోల దుర్వినియోగాన్ని అరికట్టాలని పిలుపు**

సోషల్ మీడియాలో చిన్నారుల భద్రతపై మెగా హీరో సాయి దుర్గ తేజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పిల్లల ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి ఖాతాలకు ఆధార్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. దీనివల్ల ఆన్‌లైన్‌లో వారి ఫోటోలు, వీడియోల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయవచ్చని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన 'అభయం మసూమ్-25' సదస్సులో పాల్గొన్న సందర్భంగా సాయి తేజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో పిల్లల ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేయడం పట్ల తల్లిదండ్రులకు తాను గతంలోనే హెచ్చరిక చేశానని గుర్తుచేశారు. "నిజ జీవితం వేరుగా ఉంటుంది. మీరు సరదాగా పెట్టే పిల్లల ఫోటోలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అశ్లీలతతో కూడిన అనైతిక వ్యాఖ్యలు చేసే వారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి కామెంట్లు చేసేవారికి భవిష్యత్తులో పిల్లలు పుట్టరా? వారి సొంత పిల్లలు, బంధువులు లేదా స్నేహితుల పిల్లలపై ఇలాంటి వ్యాఖ్యలు వస్తే ఊరుకుంటారా? వీరికి కనీస నైతిక విలువలు లేవా?" అంటూ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. వందల మంది ఇలాంటి వ్యాఖ్యలను లైక్ చేయడం, కామెంట్ చేయడం చూసి తాను




చాలా నిరాశకు గురైనట్లు తెలిపారు. ఈ విషయంపై సమాజం నుంచి గానీ, మీడియా నుంచి గానీ 24 గంటలు ఎదురుచూసినా ఎలాంటి స్పందన రాకపోవడంతో, తానే బాధ్యత తీసుకున్నానని సాయి తేజ్ వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను, ఉన్నత పోలీసు అధికారులను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు వివరించారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనను 'డార్క్ కామెడీ' అని చెప్పి సమర్థించుకోవడం సరికాదని, ఇది ఇతరుల మనోభావాలను దెబ్బతీస్తుందని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలపై చిన్నారుల భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613